

ఫుట్‌పాత్ ఆక్రమణలను తొలగిస్తున్న ట్రాఫిక్ పోలీసులు

ఫుట్‌పాత్‌పై ఆక్రమణల తొలగింపు

హైదర్‌నగర్, మార్చి 18 (ఆంధ్రజ్యోతి): కూకట్‌పల్లి జాతీయ రహదారిపై ఫుట్‌పాత్ ఆక్రమణలను కేపీహెచ్‌బీ ట్రాఫిక్ పోలీసులు మంగళవారం తొలగించారు. జేఎన్‌టీయూ నుంచి కళామందిర్ వరకు రోడ్‌ను ఆక్రమించి వ్యాపారాలు నిర్వహిస్తున్న దుకాణాలను కూకట్‌పల్లి ట్రాఫిక్ అడిషనల్ ఏసీపీ వెంకన్న ఆదేశాల మేరకు సీఐ జానయ్య ఆధ్వర్యంలో ట్రాఫిక్ పోలీస్ స్టేషన్‌కు తరలించారు. ఫుట్‌పాత్‌పై వ్యాపారాలు నిర్వహిస్తే క్రిమినల్ కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు.


శ్రీరామనవమి వేడుకలపై సమీక్ష నిర్వహిస్తున్న ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు

శ్రీరామనవమి వేడుకలను ఘనంగా నిర్వహించండి

కూకట్‌పల్లి, మార్చి 18 (ఆంధ్రజ్యోతి): ఏప్రిల్ 6వ తేదీన జరిగే శ్రీరామ నవమి వేడుకలను ఘనంగా నిర్వహించాలని ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు సూచించారు. మంగళవారం క్యాంపు కార్యాలయంలో కార్పొరేటర్‌లు, గ్రామ పెద్దలు, మాజీ చైర్మన్‌లతో సీతారామచంద్రస్వామి కల్యాణం, అన్నదానం తదితర కార్యక్రమాలపై సమీక్షా సమావేశం నిర్వహించారు. భక్తులకు ఇబ్బందులు లేకుండా ఏర్పాట్లు చేయాలన్నారు. అనంతరం సీతారామదేవాలయ పరిసర ప్రాంతాలను పరిశీలించారు.


విద్యార్థులకు పండ్లు పంపిణీ చేస్తున్న కార్పొరేటర్ నర్సింహయాదవ్

పేద విద్యార్థులకు చేయూతనందించాలి

ఓల్డుబోయినపల్లి, మార్చి 18 (ఆంధ్రజ్యోతి): పేద విద్యార్థులకు ప్రతీ ఒక్కరూ చేయూతనందించాలని కార్పొరేటర్ ముద్దం నర్సింహ యాదవ్ అన్నారు. బోయినపల్లి మార్కెట్ మాజీ డైరెక్టర్ కోమటి బాలరాజుతో కలిసి అంజయ్యనగర్‌లో ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు మంగళవారం పండ్లు, నోట్ బుక్స్ అందజేశారు. కార్యక్రమంలో హరినాథ్, మక్కల సత్యనారాయణ, బుర్రి యాదగిరి, మట్టి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

27న కూకట్‌పల్లి కోర్టు బార్ అసోసియేషన్ ఎన్నికలు

కేపీహెచ్‌బీకాలనీ, మార్చి 18 (ఆంధ్రజ్యోతి): కూకట్‌పల్లి కోర్టు బార్ అసోసియేషన్ ఎన్నికలు ఈనెల 27న నిర్వహించనున్నారు. ఈ మేరకు మంగళవారం ఎన్నికల నోటిఫికేషన్ విడుదల చేశారు. దీంతో కూకట్‌పల్లి కోర్టు ప్రాంగణంలో రాజకీయం వేడెక్కింది. ప్రస్తుత కమిటీతోపాటు గతంలో పనిచేసిన వారు అధ్యక్ష, కార్యదర్శులతోపాటు ఇతర పదవులకు పోటీ పడుతున్నారు. ఒకరిద్దరు తాము పోటీలో ఉంటున్నామని బహిరంగంగా చెబుతున్నా.. తాజాగా ఎన్నికల నోటిఫికేషన్ విడుదల కావడంతో ఎంతమంది పోటీలో ఉంటారనేది ఆసక్తి నెలకొంది.

జోనల్ కార్యాలయాల్లో గడువు ముగిసిన డీసీపీ కిట్లు

కేపీహెచ్‌బీకాలనీ, మార్చి 18 (ఆంధ్రజ్యోతి): జీహెచ్‌ఎంసీ మూసాపేట్, కూకట్‌పల్లి సర్కిల్, జోనల్ కార్యాలయాల్లో ఏర్పాటు చేసిన డ్రై కెమికల్ పౌడర్ (డీసీపీ)కిట్లు ఏడాదికి ఓసారి రెన్యూవల్ చేయాల్సి ఉన్నా పట్టించుకునే నాథుడే కరువయ్యారు. అగ్నిప్రమాదాల నివారణకు పదుల సంఖ్యలో డీసీపీ కిట్లు ఏర్పాటు చేశారు. 2023 ఏప్రిల్‌లో గడువు ముగిసినా రెన్యూవల్ చేయలేదు. నామ్‌కే వాస్తేగా డీసీపీ కిట్లున్నాయని పలువురు విమర్శిస్తున్నారు.


అధ్యక్ష, కార్యదర్శులను సత్కరిస్తున్న బండి రమేష్

దీన్‌దయాల్‌నగర్ అధ్యక్షుడిగా విజయభాస్కర్‌రెడ్డి

బాలానగర్, మార్చి 18 (ఆంధ్రజ్యోతి): ఫతేనగర్ డివిజన్ పరిధిలోగల దీన్‌దయాల్‌నగర్ సంక్షేమ సంఘం ఎన్నికల్లో అధ్యక్షుడిగా విజయభాస్కర్‌రెడ్డి, ప్రధాన కార్యదర్శిగా హరిప్రసాద్ గెలుపొందారు. వారితోపాటు సభ్యులు మంగళవారం కాంగ్రెస్ కూకట్‌పల్లి ఇన్‌చార్జి బండి రమేష్‌ను కలిశారు. ఈ సందర్భంగా రమేష్ మాట్లాడుతూ.. బస్తీ అభివృద్ధికి కృషి చేయాలని వారికి సూచించారు. కార్యక్రమంలో లక్ష్మయ్య, గోవింద్, శివచౌదరి, రమణ, భరత్ తదితరులు పాల్గొన్నారు.

బీజేపీ రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడిగా కేశవరావు

హైదర్‌నగర్, మార్చి 18 (ఆంధ్రజ్యోతి): బీజేపీ రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడిగా ఆల్విన్‌కాలనీ డివిజన్‌కు చెందిన వీరమల్ల కేశవరావు నియమితులయ్యారు. మంగళవారం ఆల్విన్‌కాలనీ, హైదర్‌నగర్ డివిజన్‌లకు చెందిన బీజేపీ నాయకులు ఆయనను కలిసి పుష్పగుచ్ఛాలు అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా కేశవరావు మాట్లాడుతూ పార్టీ బలోపేతానికి తనవంతు కృషి చేస్తానన్నారు. కార్యక్రమంలో బీజేవైఎం రాష్ట్ర మాజీ ప్రధాన కార్యదర్శి అరుణ్‌కుమార్, నాయకులు విజిత్, నర్సింగ్ యాదవ్, హఫీజ్‌పేట డివిజన్ అధ్యక్షుడు జితేందర్ తదితరులు పాల్గొన్నారు.


కేశవరావుకు శుభాకాంక్షలు తెలియజేస్తున్న బీజేపీ నాయకులు

కూకట్‌పల్లిలో 38 కేంద్రాలు

- పదోతరగతి పరీక్షలు రాయనున్న 8,165 మంది విద్యార్థులు
- ఎలక్ట్రానిక్ పరికరాలకు అనుమతి లేదు

కూకట్‌పల్లి, మార్చి 18 (ఆంధ్రజ్యోతి): కూకట్‌పల్లి మండల పరిధిలో పదోతరగతి పరీక్షలకు ఏర్పాట్లు పూర్తి చేశారు. 38 కేంద్రాలలో 8,165 మంది విద్యార్థులు పరీక్షలు రాయనున్నారు. 6 కేంద్రాలు ప్రభుత్వ పాఠశాలలో, 32 కేంద్రాలు ప్రైవేట్ పాఠశాలల్లో ఏర్పాటు చేశారు. ఈనెల 21 నుంచి ఏప్రిల్ 4వ తేదీ వరకు ఉదయం 9.30 నుంచి మధ్యాహ్నం 12.30 గంటల వరకు పరీక్షలు జరుగుతాయి. పరీక్ష కేంద్రాలను ఒకరోజు ముందు చూసుకోవాలని విద్యాశాఖ అధికారులకు విద్యార్థులకు సూచిస్తున్నారు. కేంద్రాల్లోకి సెల్‌ఫోన్, స్మార్ట్‌వాచ్, ఎలక్ట్రానిక్ పరికరాలకు అనుమతి లేదు. పరీక్ష కేంద్రాలకు విద్యార్థులు గంట ముందే చేరుకోవాలి.

హాల్ టికెట్ల అందజేత

కూకట్‌పల్లి ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో 179 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరవుతున్నారని ప్రధానోపాధ్యాయుడు నరేందర్‌రెడ్డి తెలిపారు. గత ఏడాదికంటే ఎక్కువ ఉత్తీర్ణత సాధించడమే లక్ష్యంగా పెట్టుకున్నామని, విద్యార్థులకు హాల్ టికెట్లు అందజేశామని తెలిపారు.



పరీక్షా కేంద్రాల్లో సదుపాయలు కల్పించాం

పదోతరగతి పరీక్ష కేంద్రాల్లో తాగునీరు, ఫ్యాన్‌లు తదితర సదుపాయాలు కల్పించాం. విద్యార్థులు ఒత్తిడికి గురికాకుండా పరీక్షలు రాయాలి. గంట ముందుగానే కేంద్రాలకు చేరుకోవాలి. ప్రతీ పరీక్షా కేంద్రాన్ని ఒక చీఫ్ సూపర్‌వైజర్ పర్యవేక్షణ చేస్తారు.

– కిషన్, కూకట్‌పల్లి మండల విద్యాశాఖ అధికారి


విద్యార్థినిలకు హాల్‌టికెట్లు ఇస్తున్న ఉపాధ్యాయులు

జీవనశైలి మార్పులతోనే స్ట్రోక్ సమస్యలు

- హెచ్‌సీఏహెచ్ సదస్సులో వైద్యులు

పంజాగుట్ట, మార్చి 18(ఆంధ్రజ్యోతి): ధూమపానం, మద్యపానం, అధిక ఒత్తిడి, శారీరక శ్రమ లేకపోవడం, జీవనశైలి మార్పులతో యువత ఎక్కువగా స్ట్రోక్స్ బారిన పడుతోందని వైద్యులు వెల్లడించారు. స్ట్రోక్ వస్తే వెంటనే వైద్యులను సంప్రదించి చికిత్స పొందాలని, లేదంటే శాశ్వత వైకల్యాలకు దారితీస్తుందని వారు హెచ్చరించారు. హెల్త్ కేర్ ఎట్ హోమ్(హెచ్‌సీఏహెచ్) సంస్థ మంగళవారం సోమాజిగూడలో స్ట్రోక్ రికవరీలో ముందస్తు రీహాబిలిటేషన్ ప్రాముఖ్యతపై సదస్సు నిర్వహించింది. నగరంలో యువతలో స్ట్రోక్ కేసులు ఆందోళనకరంగా పెరుగుతున్నాయని, స్ట్రోక్ వచ్చిన ప్రతి ఏడుగురిలో ఒకరు 25-45 సంవత్సరాల మధ్య వయస్సు గల వారే ఉంటున్నారని చెప్పారు. ఏఐ ఆధారిత పరికరాలతో న్యూరో రిహాబిలిటేషన్, ఫిజియోథెరపీ, అధునాతన స్ట్రోక్ రికవరీ పద్ధతుల్లో స్ట్రోక్ రోగులు కొంత ఉపశమనం పొందుతున్నారని వారు వెల్లడించారు. సదస్సులో హెచ్‌సీఏహెచ్ సహ వ్యవస్థాపకుడు, సీఓఓ డాక్టర్ గౌరవ్ తుక్రాల్, కిమ్స్ సన్‌షైన్ హాస్పిటల్స్ చీఫ్ న్యూరోసర్జన్ డాక్టర్ నవీన్ మెహ్రోత్రా, న్యూరోసర్జన్ డాక్టర్ అనంత్ పాల్గొన్నారు.


సదస్సులో పాల్గొన్న వైద్యులు

ఇఫ్తార్‌కు వెళ్లొచ్చేసరికి ఇంట్లో చోరీ

బంజారాహిల్స్, మార్చి 18(ఆంధ్రజ్యోతి): ఇఫ్తార్‌కు వెళ్లి వచ్చేసరికి దుండగులు ఇంట్లో చోరీ చేశారు. విలువైన బంగారు ఆభరణాలు, స్వదేశీ, విదేశీ నగదు చోరీ చేశారు. షేక్‌పేట డైమండ్ హిల్ కాలనీకి చెందిన మహ్మద్ ముజాహిద్ కమల్ కుటుంబంతో కలిసి ఆస్ట్రేలియాలో ఉంటూ రెండు నెలల క్రితం తిరిగి వచ్చాడు. ఈ నెల 17న కుటుంబ సభ్యులతో కలిసి ఇఫ్తార్ కోసం బంధువుల ఇంటికి వెళ్లాడు. మంగళవారం తెల్లవారుజామున తిరిగి వచ్చే సరికి ఇంటి వెనుకవైపు తలుపు పగులగొట్టి ఉంది. లోపలికి వెళ్లి చూడగా వస్తువులు చిందరవందరగా పడేసి ఉన్నాయి. అల్మారాలో ఉన్న 34 తులాల బంగారు ఆభరణాలు, రూ. 4.5 లక్షలు, 550 కెనడియన్ డాలర్లు కనిపించలేదు. బాధితుడి ఫిర్యాదు మేరకు ఫిలింనగర్ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. సీసీ కెమెరా ఫుటేజీని పరిశీలించి పోలీసులు ఆధారాలను సేకరించారు.


ఆధారాలను సేకరిస్తున్న క్లూస్ టీం

కూటి కోసం కోటి తిప్పలు

షాపూర్‌నగర్, మార్చి 18 (ఆంధ్రజ్యోతి): ఉన్న ఊరు, కన్నవారిని వదిలి ఉపాధి కోసం నగరానికి వలస వచ్చి దొరికింది తింటూ, ఏదో ఒక పనిచేసుకుంటూ ఎందరో జీవితాన్ని వెళ్లదీస్తున్నారు. బిహార్‌కు చెందిన ఓ యువకుడు మండుటెండను సైతం లెక్కచేయకుండా ద్విచక్ర వాహనాన్ని షాపులా మార్చుకొని, షాపులో లభించే సామాన్ల కన్నా ఎక్కువ వస్తువులను ఈ బండిపై వేసుకొని గల్లీలు తిరుగుతూ విక్రయిస్తున్నాడు. బైక్‌నే మూడు చక్రాల బండిగా మార్చుకుని, దానిపై జాలీతో ట్రాలీలా ఏర్పాటు చేసుకొని అన్నిరకాల ప్లాస్టిక్ సామగ్రిని నింపుకొని విక్రయిస్తూ జీవనం సాగిస్తున్నాడు. అతడిని ఆంధ్రజ్యోతి అడగగా.. ఓ వ్యాపారి వద్ద బండి, ప్లాస్టిక్ సామాన్లు తీసుకొని విక్రయించి యజమానికి డబ్బు ఇస్తానని, వచ్చిన దాంట్లో రోజువారీ కమీషన్‌లా తనకు వేతనం ఇస్తాడని చెప్పాడు. నిత్యం బతుకుపోరులో ఇలాంటి వారు ఎందరో.


బైక్‌నే మూడు చక్రాల వాహనంగా మార్చుకొని ప్లాస్టిక్ సామగ్రి విక్రయిస్తున్న వ్యక్తి


కేరళ కళాకారుల ప్రదర్శన

ముగిసిన సాంకేతిక వార్షికోత్సవం

నిజాంపేట్, మార్చి 18 (ఆంధ్రజ్యోతి): బాచుపల్లిలోని వీఎన్‌ఆర్‌వీజేఐఈటీ కళాశాలలో రెండు రోజుల పాటు జరిగిన సింటినేషన్ - 25 సాంకేతిక వార్షికోత్సవం మంగళవారంతో ముగిసింది. సాంస్కృతికోత్సవంలో భాగంగా ఓగ్, ఓయాజ్ పేరిట ఫ్యాషన్ వాక్ జరిగింది. కళాశాలకు చెందిన శాస్త్రీయ విద్యార్థి కూటమి నృత్య తరంగ్ సభ్యులు తమ నాట్యంతో ప్రేక్షకులను అలరించారు.

కేరళ బ్యాండ్ సభ్యులు తమ సంప్రదాయ సంగీతంతో ఆకట్టుకున్నారు. కళాశాల సంగీత కూటమి క్రెసెండో నిర్వహించిన అంత్యాక్షరి పోటీల్లో ఎలక్ట్రానిక్స్ అండ్ ఇన్‌స్ట్రుమెంటేషన్ ఇంజనీరింగ్ విభాగానికి చెందిన జట్టు గెలుపొందింది.

కటకం భాస్కర్‌కు వైశ్య జాతిరత్న అవార్డు

అమీర్‌పేట, మార్చి 18 (ఆంధ్రజ్యోతి): కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు, సామాజిక కార్యకర్త కటకం భాస్కర్ వైశ్య జాతిరత్న అవార్డు అందుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వైశ్య సమాజం నుంచి ఈ అవార్డు అందుకోవడం గర్వంగా ఉందన్నారు. తాను ఎదుర్కొన్న సవాళ్లు, నేర్చుకున్న పాఠాలు ఈ స్థాయికి తీసుకువచ్చాయన్నారు.

కానిస్టేబుల్‌నని నమ్మించి
యువతిని వేధిస్తున్న వ్యక్తిపై కేసు

అమీర్‌పేట, మార్చి 18 (ఆంధ్రజ్యోతి): పోలీస్ కానిస్టేబుల్‌నని యువతిని నమ్మించిన వేధిస్తున్న వ్యక్తిపై పోలీసులు కేసు నమోదు చేశారు. ఇన్‌స్పెక్టర్ శ్రీనాథ్ రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం.. ఎస్‌ఆర్ నగర్‌కు చెందిన యువతి(20) బీటెక్ మూడో సంవత్సరం చదువుతోంది. ఏడాది క్రితం ఓ పార్క్‌కు వెళ్లినప్పుడు తేమలి పుజారా రమేష్(24) అనే యువకుడు పరిచయమయ్యాడు. తాను పోలీస్ కానిస్టేబుల్‌నని పరిచయం చేసుకున్నాడు. కొద్దిరోజుల తర్వాత ఆమె ఫోన్‌లోని నంబర్లను తన ఫోన్‌లోకి మార్చుకుని బ్లాక్‌మెయిల్ చేయడం మొదలు పెట్టాడు. యువతి ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

వ్యక్తిపై కత్తితో దాడి

బేగంపేట, మార్చి 18 (ఆంధ్రజ్యోతి): ఆటో పార్క్ చేసి ఇంటికి వెళ్తున్న వ్యక్తిపై బైక్‌పై వచ్చిన దుండగులు కత్తితో దాడి చేసి పారిపోయారు. ఈ ఘటన బేగంపేట పోలీస్‌స్టేషన్ పరిధిలోని భగవంతాపూర్‌లో గల గగన్‌విహార్ కాలనీలో మంగళవారం జరిగింది. స్థానికులు, పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. బేగంపేటలోని భగవంతాపూర్‌లో నివసించే వెంకటేష్‌యాదవ్(35) ట్రాలీ ఆటో నడుపుతుంటాడు.

మంగళవారం సాయంత్రం ఇంటి సమీపంలో ఆటో పార్క్ చేసి వెళ్తుండగా బైక్‌పై వచ్చిన ఇద్దరు దుండగుల్లో ఒకరు కత్తితో దాడి చేశాడు. బేగంపేట ఇన్‌స్పెక్టర్ ప్రసాద్‌రావు ఘటనా స్థలానికి చేరుకుని సీసీ కెమెరాలను పరిశీలించారు. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

కారు దొంగిలించిన వ్యక్తి అరెస్ట్

పంజాగుట్ట, మార్చి 18(ఆంధ్రజ్యోతి): అమీర్‌పేట గ్రీన్ పార్క్ హోటల్ ఎదురుగా ఉన్న మద్యం దుకాణం వద్ద కారును దొంగిలించిన వ్యక్తిని పంజాగుట్ట పోలీసులు మంగళవారం అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. అమీర్‌పేట్ లీలానగర్‌కు చెందిన తోట ప్రసాద్ ఈ నెల 16న రోడ్డుపై కారు పెట్టి మద్యం దుకాణానికి వెళ్లాడు. అమీర్‌పేట్ లాల్‌బంగ్లా ప్రాంతంలో నివసించే మహారాష్ట్ర నాందేడ్‌కు చెందిన దిగంబర్ రఘునాథ్ ఖండేరే(29) కారును తీసుకెళ్లాడు. సీసీ కెమెరా ఫుటేజీ ఆధారంగా పోలీసులు నిందితుడిని గుర్తించారు. అతడిని అరెస్ట్ చేసి కారును స్వాధీనం చేసుకున్నారు.

రోడ్డు ప్రమాదంలో యువకుడి మృతి

రాయదుర్గం, మార్చి 18 (ఆంధ్రజ్యోతి): రోడ్డు ప్రమాదంలో యువకుడు మృతిచెందిన ఘటన గచ్చిబౌలి పోలీస్‌స్టేషన్ పరిధిలో జరిగింది. ఎస్‌ఐ రాజశేఖర్‌రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం.. కాకినాడ జిల్లా ప్రత్తిపాడు మండలం వేములపల్లి గ్రామానికి చెందిన పిల్లి రమణ కుటుంబం కొంతకాలం క్రితం నగరానికి వలసవచ్చి మియాపూర్ గోపాల్‌రావునగర్‌లో నివాసం ఉంటోంది. రమణ స్థానికంగా అపార్ట్‌మెంట్‌లో వాచ్‌మన్‌గా పని చేస్తుండగా, కుమారుడు సతీష్(22) జొమాటోలో ఫుడ్‌డెలివరీ బాయ్‌గా పనిచేస్తున్నాడు.


సతీష్ (ఫైల్)

మంగళవారం మధ్యాహ్నం సతీష్ తన బామ్మర్ది లోకేష్‌తో కలిసి స్కూటీపై కొండాపూర్ వెళ్లాడు. మధ్యాహ్నం 2.30 గంటలకు తిరిగి ఇంటికి వెళ్తుండగా, కొండాపూర్ కిమ్స్ ఆస్పత్రి వద్ద సతీష్ సడన్‌బ్రేక్ వేయడంతో స్కూటీ అదుపు తప్పి ఆర్టీసీ బస్సు వెనుక చక్రాల కింద పడ్డాడు. తీవ్రమైన గాయాలవడంతో అతడు అక్కడికక్కడే మృతి చెందాడు. లోకేష్‌కు స్వల్ప గాయాలయ్యాయి. పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.


ఇళ్లను తొలగిస్తున్న జీహెచ్‌ఎంసీ అధికారులు

రోడ్డు విస్తరణకు అడ్డుగా ఉన్న ఇళ్ల తొలగింపు

చందానగర్, మార్చి 18 (ఆంధ్రజ్యోతి): చందానగర్ నుంచి అమీన్‌పూర్ వరకు వెళ్లే శ్రీదేవి థియేటర్ రోడ్డు విస్తరణలో భాగంగా అడ్డుగా ఉన్న ఇళ్లను మంగళవారం జీహెచ్‌ఎంసీ అధికారులు తొలగించారు. ఈ సందర్భంగా ఉపకమిషనర్ మోహన్‌రెడ్డి మాట్లాడుతూ రోడ్డు విస్తరణకు అడ్డుగా ఉన్న భవనాలను ఖాళీ చేయాలని యజమానులకు గతంలో అనేకసార్లు నోటీసులు ఇచ్చామన్నారు. వారు స్పందించకపోవడంతో తొలగిస్తున్నామని తెలిపారు. చందానగర్ భెల్ చౌరస్తా నుంచి అమీన్‌పూర్ కమాన్ వరకు 150 అడుగుల రోడ్డు నిర్మాణం సాగుతున్న నేపథ్యంలో జోనల్ కమిషనర్ ఆదేశాలతో ఇళ్ల తొలగింపు పనులు చేపట్టారు. టౌన్‌ప్లానింగ్ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.


సంజీవరెడ్డి నుంచి నియామకపత్రం అందుకుంటున్న గంధం కరుణాకర్ నాయుడు

ఐఎన్‌టీయూసీ తెలుగు రాష్ట్రాల కార్యదర్శిగా
కరుణాకర్ నాయుడు

కేపీహెచ్‌బీకాలనీ, మార్చి 18 (ఆంధ్రజ్యోతి): ఐఎన్‌టీయూసీ(ఇండియన్ నేషనల్ ట్రేడ్ యూనియన్ కాంగ్రెస్) ఏపీ, తెలంగాణ రాష్ట్రాల కార్యదర్శిగా కేపీహెచ్‌బీకి చెందిన గంధం కరుణాకర్ నాయుడు నియమితులయ్యారు. ఈ మేరకు మంగళవారం ఐఎన్‌టీయూసీ అధ్యక్షుడు సంజీవరెడ్డి చేతుల మీదుగా నియామకపత్రం అందుకున్నారు. కార్మికుల సంక్షేమం కోసం పనిచేసేందుకు తనకు అవకాశం ఇచ్చినందుకు కృతజ్ఞతలు తెలిపారు.

బోరబండ నుంచి బయలుదేరే
ఎంఎంటీఎస్ రైళ్ల సమయం

అల్లాపూర్, మార్చి 18 (ఆంధ్రజ్యోతి): బోరబండ ఎంఎంటీఎస్ స్టేషన్ నుంచి లింగంపల్లి, హైదరాబాద్, ఫలక్‌నూమ(వయా సికింద్రాబాద్) వైపునకు వెళ్లే రైళ్ల సమయం ప్రయాణికుల కోసం. ++ గుర్తు గల రైలు సోమవారం నుంచి శుక్రవారం వరకు అని అర్థం.

లింగంపల్లి వైపునకు: ఉదయం: 05:57, 06:12, 07:02, 08:17, 08:32, 09:02, 09:42, 09:42, 10:17, 10:17, 10:27++, 11:12 గంటలకు

సాయంత్రం: 16:57, 17:42++, 17:57, 18:27, రాత్రి 19:22, 19:15, 20:22, 20:42++, 21:02, 21:07, 21:42++, 22:12, 22:37, 23:17++, అర్ధరాత్రి 00:17 గంటలకు.

ఫలక్‌నూమ వైపునకు: (వయా బేగంపేట, సికింద్రాబాద్, కాచిగూడ, మలకపేట) ఉదయం: 04:16, 06:16, 07:01, 07:41++, 8:46, 09:15, 09:51, 10:41

సాయంత్రం: 16:31++, 17:21, 17:56++, 18:16, 18:56++, 19:36

రాత్రి: 20:16++, 21:41, 21:51, 22:21, 23:05, 23:40 గంటలకు

హైదరాబాద్ వైపునకు: (వయా బేగంపేట, ఖైరతాబాద్, లక్డీకాపుల్)

ఉదయం: 07:20, 08:15, 10:05, సాయంత్రం: 16:20++, 17:30, 19:10, రాత్రి: 20:13, 21:25 గంటలకు

మేడ్చల్‌కు: (వయా బేగంపేట, సంజీవయ్య పార్కు, జేమ్స్ స్ట్రీట్, సికింద్రాబాద్) ఉదయం: 10:26, సాయంత్రం: 18:46 గంటలకు.

ఘట్‌కేసర్‌కు: (వయా ఫిరోజ్‌గూడ, సుచిత్ర, నేరేడ్‌మెట్, చర్లపల్లి): సాయంత్రం 17:36 గంటలకు.

టీ తాగి వచ్చేలోపు స్కూటీ మాయం

అల్లాపూర్, మార్చి 18 (ఆంధ్రజ్యోతి): టీ తాగి వచ్చేలోపు స్కూటీ మాయమైన ఘటన పర్వత్‌నగర్‌లో ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. వసంతనగర్‌కు చెందిన నాగారం కిష్టయ్య(35) గత గురువారం పర్వత్‌నగర్‌లో స్కూటీ పార్క్ చేసి టీ తాగటానికి వెళ్లాడు. 20 నిమిషాల తర్వాత వచ్చి చూడగా స్కూటీ కనిపించలేదు. బాధితుడు సోమవారం రాత్రి పోలీసులకు ఫిర్యాదు చేశాడు.


సీసీరోడ్డు పనులను పరిశీలిస్తున్న కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్‌గౌడ్

కాలనీల్లో మౌలిక సదుపాయాల కల్పనకు పెద్దపీట

హైదర్‌నగర్, మార్చి 18 (ఆంధ్రజ్యోతి): కాలనీల్లో మౌలిక సదుపాయాలకు పెద్దపీట వేస్తున్నామని కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్‌గౌడ్ తెలిపారు. మంగళవారం ఆల్విన్ కాలనీ డివిజన్ పరిధిలోని ఎల్లమ్మబండ రాజీవ్‌గాంధీనగర్‌లో సీసీ రోడ్ల పనులను పరిశీలించారు. నాణ్యతా ప్రమాణాలు పాటించాలని కాంట్రాక్టర్‌కు సూచించారు. అనంతరం అంగన్‌వాడీ కేంద్రాన్ని సందర్శించారు.

హెల్త్ ఇన్సూరెన్స్ పేరుతో మోసం

కేపీహెచ్‌బీకాలనీ, మార్చి 18 (ఆంధ్రజ్యోతి): హెల్త్ ఇన్సూరెన్స్ పేరుతో అమోర్ ఆస్పత్రి యాజమాన్యం మోసం చేస్తుందని వెంకట్‌రెడ్డి అనే వ్యక్తి కూకట్‌పల్లి పోలీసులకు మంగళవారం ఫిర్యాదు చేశాడు. 2022లో నల్లగొండ జిల్లా హాలియా ప్రాంతానికి చెందిన విజేత(28) స్టార్ హెల్త్ ఇన్సూరెన్స్‌తో అమోర్ ఆస్పత్రిలో చికిత్స చేయించుకుంది. తాజాగా ఓ ప్రైవేటు ఏజెన్సీ నుంచి ఫోన్ చేసి రూ. 1,14,539 కట్టాలని బెదిరించారు. విషయం ఏంటని తెలుసుకునేందుకు ఆస్పత్రికి వస్తే సరైన సమాధానం చెప్పలేదని బాధితురాలి సోదరుడు వెంకట్‌రెడ్డి తెలిపారు. ఇన్సూరెన్స్ కవర్ అయిందనుకున్నామని, ఆస్పత్రితో ఒప్పందం చేసుకున్న థర్డ్ పార్టీ లోన్ తీసుకుని మోసం చేస్తుందన్నారు. మాకు నిజం చెప్పకుండా ఆస్పత్రి ఎందుకు రహస్యంగా ఉంచిందో అర్థం కాలేదన్నారు. ఇన్సూరెన్స్ నుంచి క్లెయిమ్ అయిందా లేక థర్డ్ పార్టీ నుంచి ఆస్పత్రి క్లెయిమ్ చేసుకుందా అనేది స్పష్టత ఇవ్వలేదన్నారు. ఇన్సూరెన్స్ క్లెయిమ్ కాకపోతే ఆ విషయం రోగి కుటుంబ సభ్యులకు సమాచారం ఇవ్వకుండా ఏజెన్సీ నుంచి లోన్ ఇప్పించి అప్పులపాలు చేయడం ఏంటని ప్రశ్నించారు. బాధితుల ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

ఎండలు.. నిర్మానుష్యంగా రోడ్లు


ఖాళీగా దర్శనమిస్తున్న బహదూర్‌పల్లి గ్రామానికి వెళ్లే రహదారి


వెలవెలబోతున్న గండిమైసమ్మ నుంచి బౌరంపేట రోడ్డు


ఖాళీగా కనిపిస్తున్న గండిమైసమ్మ నుంచి నర్సాపూర్ వైపు వెళ్లే రోడ్డు

దుండిగల్, మార్చి 18 (ఆంధ్రజ్యోతి) : మండుతున్న ఎండలకు శివారు ప్రాంతాల రోడ్లన్నీ ఖాళీగా కనిపిస్తున్నాయి. ఉదయం, సాయంత్రం, అర్ధరాత్రి వరకు బిజీగా ఉండే రహదారులు మధ్యాహ్నం 12 నుంచి 3 వరకు ఏ రోడ్డు చూసినా వాహనదారులు లేక ఖాళీగా దర్శనమిస్తున్నాయి. ఎండలు 40 డిగ్రీల వరకు మండుతున్నాయి. ఈ నేపథ్యంలో ప్రజలకు రోడ్లపైకి రావడానికే జంకుతున్నారు. అత్యవసర పరిస్థితుల్లో తప్ప ఎవరూ రోడ్ల మీద తిరగడానికి సాహసించడంలేదు.


మొబైల్ ట్రాన్స్‌ఫార్మర్‌ను ప్రారంభిస్తున్న ఎస్పీ రవికుమార్, అధికారులు

మెరుగైన సేవలు అందించేందుకు కృషి

పేట్‌బషీరాబాద్, మార్చి 18(ఆంధ్రజ్యోతి): మండుతున్న ఎండలను దృష్టిలో పెట్టుకొని వినియోగదారులకు మెరుగైన సేవలు అందించేందుకు విద్యుత్ అధికారులు నిరంతరం కృషిచేస్తున్నారని ఎస్పీ రవికుమార్ తెలిపారు. మంగళవారం మేడ్చల్ విద్యుత్ కార్యాలయంలో నూతనంగా రెండు మొబైల్ ట్రాన్స్‌ఫార్మర్లను మేడ్చల్ డీఈటీ శ్రీనాథ్‌రెడ్డి, డీఈ జాన్‌పోరాజ్‌లతో కలసి ఆయన ప్రారంభించారు. ఇలాంటి ట్రాన్స్‌ఫార్మర్స్‌తో అత్యవసర సమయాల్లో వీటిని అమర్చి వినియోగదారులకు విద్యుత్ అందించేందుకు ఉపయోగపడతాయని రవికుమార్ అన్నారు. ఈ కార్యక్రమంలో డీఈఎమ్మార్టీ లీలాప్రసాద్, కుత్బుల్లాపూర్ సబ్ డివిజన్ ఏడీఈ శ్రీకాంత్, కొంపల్లి ఏఈ శ్రీనివాస్, సిబ్బంది పాల్గొన్నారు.

అక్రమ నిర్మాణాలను అరికట్టాలి

గాజులరామారం, మార్చి 18 (ఆంధ్రజ్యోతి) : ప్రభుత్వ స్థలంలో వెలిసిన అక్రమ నిర్మాణాను తొలగించాలని హైడ్రా అడిషనల్ డైరెక్టర్ పాపయ్యకు సీనియర్ జర్నలిస్టు తన్నీరు శ్రీనివాస్ మంగళవారం వినతిపత్రం అందజేశారు.


హైడ్రా అధికారికి ఫిర్యాదు చేస్తున్న శ్రీనివాస్

గాజులరామారం సర్వే నంబర్ 307/1లో బీజేపీ మైనార్టీ సెల్ నాయకులు అల్లం భరత్‌రెడ్డి, వాసుదేవ ఏడు ఎకరాల ప్రభుత్వ భూమిని ఆక్రమించి బహిరంగంగా విక్రయిస్తున్నారని, అందుకు కుత్బుల్లాపూర్ మండల రెవిన్యూ అధికారులు సహకరిస్తున్నారని తెలిపారు. హైకోర్టు ఇచ్చిన 5 ఎకరాల స్టేను అడ్డం పెట్టుకుని నేటికీ నిర్మాణాలు కొనసాగిస్తున్నా, రెవెన్యూ అధికారులు అటువైపు కన్నెత్తి కూడా చూడటంలేదని అన్నారు. వీరి నిర్లక్ష్యం వల్ల ఏడు ఎకరాల్లో నిర్మాణాలు కొనసాగుతున్నాయని, ఆర్డీఓకు, కలెక్టర్‌కు, రెవెన్యూ అధికారులకు ఫిర్యాదు చేసినా పట్టించుకోవడంలేదని వివరించారు. సత్వరమే చర్యలు తీసుకుని ప్రభుత్వ భూమిని కాపాడాలని కోరారు.

ఇరుకైన రోడ్డు.. ఇరుక్కున్న లారీలు

కుత్బుల్లాపూర్, మార్చి 18 (ఆంధ్రజ్యోతి) : గాజులరామారం సర్కిల్ చింతల్ డివిజన్ పరిధిలోని బాలానగర్ డీసీపీ కార్యాలయం నుంచి జగద్గిరిగుట్టకు వెళ్లే పైప్‌లైన్ రోడ్డులో బ్రిడ్జి నిర్మాణ పనులు నత్తనడకన సాగుతుండడంతో వాహనదారుల రాకపోకలకు ఇబ్బందులు తప్పడంలేదు.


రోడ్డు మధ్యలో ఇరుక్కుపోయిన లారీలు

నిర్మాణ సమయంలో హెచ్‌ఎంటీ అటవీ ప్రాంతంలో తాత్కాలికంగా మట్టిరోడ్డును వేశారు. అది కూడా ఇరుకుగా ఉండటంతో భారీ వాహనాలు వెళ్లే సమయంలో నానా అవస్థలు పడుతున్నారు. ఇందుకు ఉదాహరణగా మంగళవారం రెండు లారీలు ఆ ఇరుకైన రోడ్డులో ఇరుక్కుని నిలిచిపోయాయి. దీంతో వాహనాలు రోడ్డుపై స్తంభించాయి. త్వరితగతిన నిర్మాణ పనులను పూర్తి చేయాలని ప్రజలు కోరుతున్నారు.

అటవీ ప్రాంతంలో నిప్పు.. కాలిన చెట్లు

కుత్బుల్లాపూర్, మార్చి 18 (ఆంధ్రజ్యోతి) : కుత్బుల్లాపూర్ నియోజకవర్గం పరిధిలోని చింతల్ నుంచి షాపూర్‌నగర్ వైపు వెళ్లే హెచ్‌ఎంటీ రోడ్డుకు ఇరువైపులా గల హెచ్‌ఎంటీ అటవీ ప్రాంతం ఎంతో ఆహ్లాదకరంగా ఉంటుంది. అయితే హెచ్‌ఎంటీ వాచ్ సేల్స్ కౌంటర్ ఎదురుగా షాపూర్‌నగర్ వైపు వెళ్లే రోడ్డు పక్కన ఇటీవల నర్సరీలు, హోటళ్లు, స్వెట్టర్లు, పండ్ల దుకాణాలు విచ్చలవిడిగా వెలుస్తున్నాయి.


దగ్ధమవుతున్న చెట్లు

అయితే మంగళవారం వాచ్ సేల్స్ సెంటర్ ముందు ఓ వ్యక్తి హోటల్ ఏర్పాటు చేసే నిమిత్తం సమీపంలోని చెత్తకు నిప్పంటించడంతో అటవీ ప్రాంతమంతా కలిపోయిందని స్థానికులు తెలుపుతున్నారు. సంబంధిత అధికారులు స్పందించి ఇలాంటివి పునరావృతం కాకుండా చూడాలని పర్యావరణ ప్రేమికులు విజ్ఞప్తి చేస్తున్నారు.


కార్మికులకు బకాయిలను అందజేస్తున్న మదన్‌గౌడ్

కార్మికుల సంక్షేమమే ధ్యేయంగా పనిచేస్తా

షాపూర్‌నగర్, మార్చి 18(ఆంధ్రజ్యోతి): కార్మికుల సంక్షేమమే ధ్యేయంగా పనిచేస్తున్నామని కార్మిక నాయకులు, శ్రమశక్తి అవార్డు గ్రహీత ముద్దాపురం మదన్‌గౌడ్ అన్నారు. మంగళవారం షాపూర్‌నగర్‌లోని కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో కార్మికులకు రావాల్సిన బకాయిలను అందజేశారు. జీడిమెట్ల పారిశ్రామికవాడలోని తెరెఫా ప్రైవేట్ లిమిటెడ్‌లో మూడు సంవత్సరాలుగా పాత బకాయిలను కార్మికులకు ఇవ్వకుండా యాజమాన్యం ఇబ్బందులకు గురిచేస్తుండటంతో వారు మదన్‌గౌడ్‌ని కలిసి న్యాయం చేయాలని కోరారు. దీనిపై స్పందించిన ఆయన పలుమార్లు యాజమాన్యంతో చర్చించి రూ.6,94,471 బకాయిలు అందేలా కృషిచేశారు. ఈ సందర్భంగా మదన్‌గౌడ్ మాట్లాడుతూ ఎక్కడ ఏ అన్యాయం జరిగినా కార్మికుల తరపున పోరాడి న్యాయం జరిగేలా చూస్తామన్నారు. కార్యక్రమంలో పరిశ్రమ వర్కింగ్ ప్రెసిడెంట్ కె. సుభాష్, జనరల్ సెక్రెటరి రంగారావు, కార్మిక నాయకులు, కార్మికులు పాల్గొన్నారు.

కాదేదీ అద్దెకనర్హం!

- ఆటలకు అద్దె మైదానాలే దిక్కు
- అభివృద్ధికి నోచుకోని క్రీడా మైదానాలు

పేట్‌బషీరాబాద్, మార్చి 18(ఆంధ్రజ్యోతి): అద్దెకు ఇల్లు, దుకాణాలు, కార్యాలయాలే కాదు క్రీడా మైదానాలు లభ్యమవుతున్నాయి. ఆట స్థలాలు లేకపోవడంతో ఆటలపై మక్కువ ఉన్న ఆటగాళ్లు గంటకు ఇంత అని ఫీజు చెల్లించి ఆడుతున్నారు. అద్దెకు కాదేది అనర్హం అన్నట్లు క్రీడా మైదానాలు పుట్టుకొచ్చాయి. కొంపల్లి మున్సిపాలిటీలోని పలు ప్రాంతాల్లో ఇవి అందుబాటులోకి వచ్చాయి. క్రికెట్, వాలీబాల్, ఫుట్‌బాల్ లాంటి ఆటలు ఆడుకొనేందుకు బాక్స్ క్రికెట్ గ్రౌండ్‌లు భారీగా ఏర్పాటు అవుతున్నాయి. కొంపల్లి మున్సిపాలిటీలో రోజురోజుకు జనాభా పెరుగుతుంది. తగినవిధంగా ప్రభుత్వ క్రీడా మైదానాలు లేకపోవడంతో యువత వీటిని ఆశ్రయిస్తున్నారు. ఆటలపై ఉన్న ఆసక్తితో డబ్బులు చెల్లించి ఆడుకోవాల్సిన దుస్థితి ఏర్పడింది. ఏదైనా పెద్ద టోర్నమెంట్ నిర్వహించుకోవాలంటే మైదానం వెతుక్కోవడం పైనే ప్రత్యేక దృష్టి పెట్టాల్సిన పరిస్థితి నెలకొంది. దూలపల్లి, సెంట్రల్ పార్కు, వెంకటసాయికాలనీ, నార్త్ ఎస్‌సీఎల్ తదితర ప్రాంతాల్లో అద్దె క్రీడా మైదానాలు నడుస్తున్నాయి. క్రికెట్‌కు గంటకు దాదాపు రూ.700, వాలీబాల్‌కు రూ.400 తీసుకొంటున్నారని క్రీడాకారులు పేర్కొంటున్నారు.


కొంపల్లిలో అద్దెకు క్రీడా ప్రాంగణం

పేరుకే క్రీడా ప్రాంగణం

గత ప్రభుత్వ హయాంలో మున్సిపాలిటీలో క్రీడాకారులను ప్రోత్సహించాలని సంకల్పించి, క్రీడా ప్రాంగణానికి శ్రీకారం చుట్టింది. ప్రభుత్వ ఆదేశాల మేరకు అధికారులు అప్పట్లో జయభేరిలో క్రీడా ప్రాంగణాన్ని ఏర్పాటుచేసింది. కొన్ని రోజులు ఆటలు ఆడుకొనేవిధంగా ఉన్న ప్రాంగణం ప్రస్తుతం అధ్వాన్నంగా మారింది. క్రీడా ప్రాంగణంలో కొట్టివేసిన చెట్లు కొమ్మలతో కళావిహీనంగా కనిపిస్తుంది. అధికారులు స్పందించి క్రీడా ప్రాంగణాలను అభివృద్ధి పరిచి క్రీడాకారులను ప్రోత్సహించాలని యువకులు కోరుతున్నారు.



కళావిహీనంగా జయభేరికాలనీలోని క్రీడా ప్రాంగణం

ఆరోగ్యం కోసం ఆటలు..

ఆరోగ్యం కోసం ఆటలు ఆడుకుందామన్నా మున్సిపాలిటీ పరిధిలో క్రీడా మైదానాలు ఎక్కడా లేవు. పదవ వార్డులో క్రీడా మైదానాన్ని ఏర్పాటు చేసి వదిలేశారు. దీంతో ప్రైవేట్ ఆట స్థలాలను ఆశ్రయించాల్సి వస్తోంది. మున్సిపల్ పరిధిలో అధికారులు ఆట స్థలాలను ఏర్పాటు చేసి క్రీడాకారులను ప్రోత్సహించాలి.

- రాము, జయభేరికాలనీ వాసి

క్రీడా మైదానాల్ని పరిశీలిస్తాం

మున్సిపాలిటీలో క్రీడా మైదానాలు ఎక్కడెక్కడ ఉన్నాయో పరిశీలించి ఉపయోగపడేలా వాటిని తీర్చిదిద్దుతాం. క్రీడలపై ఆసక్తి ఉన్న యువ క్రీడాకారులు రాణించి ఆటల్లో మంచి ప్రతిభను చూపాలి. తద్వారా కుత్బుల్లాపూర్ నియోజకవర్గానికి, రాష్ట్రానికి గుర్తింపు తీసుకురావాలన్నారు.

- క్రిష్ణారెడ్డి, మున్సిపల్ కమిషనర్


కంపెనీ ముందు డ్రమ్ముల్లో చెత్తను తగలబెడుతున్న పరిశ్రమ

కంపెనీ ముందే వ్యర్థాల దగ్ధం..

జీడిమెట్ల, మార్చి 18 (ఆంధ్రజ్యోతి): అసలే వేసవికాలం. ఒక పక్కమండుతున్న ఎండలు. మరో పక్క ఎక్కడ అగ్నిప్రమాదాలు చోటు చేసుకుంటాయోనని ప్రజల ఆందోళన చెందుతున్నారు. జీడిమెట్ల ఫాక్స్‌సాగర్ సమీపంలో గల ఓ పరిశ్రమ యాజమాన్యం డ్రమ్ముల్లో కంపెనీ వ్యర్థాలను రోడ్డు పక్కన పోసి కాలుస్తున్నారు. గత కొంత కాలంగా సాగుతున్న ఈ తతంగాన్ని ఎవరు ప్రశ్నించకపోవడం విచారకరం. జీహెచ్‌ఎంసీ అధికారులు, ఫైర్ సిబ్బంది, పీసీబీ అధికారులు అప్రమత్తమై ఈ పరిశ్రమ నిర్వాహకులపై చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉంది.


ఆకట్టుకున్న కేరళ నృత్య బృందం

ముగిసిన సాంకేతిక వార్షికోత్సవం

నిజాంపేట్, మార్చి 18 (ఆంధ్రజ్యోతి) : బాచుపల్లిలోని వీఎన్ ఆర్‌వీజేఐఈటీ కళాశాలలో రెండు రోజుల పాటు జరిగిన సింటినేషన్ - 25 సాంకేతిక వార్షికోత్సవం మంగళవారంతో ముగిసింది. ఈ కార్యక్రమానికి త్రియరీ బ్యాండ్ తమ సంగీత కార్యక్రమంతో ఆహుతులను విశేషంగా అలరించారు. ఈ సాంస్కృతికోత్సవంలో భాగంగా ఓగ్, ఓయాజ్ పేరిట ఫ్యాషన్ వాక్ జరిగింది. కళాశాలకు చెందిన శాస్త్రీయ విద్యార్థి కూటమి నృత్య తరంగ్ సభ్యులు తమ నాట్యంతో ప్రేక్షకులను అలరించారు. కేరళ బ్రాండ్ సభ్యులు తమ సాంప్రదాయ సంగీతంతో మరింత ఆకట్టుకున్నారు. దీనిలో భాగంగా అధ్యాపకుల కోసం కళాశాల సంగీత కూటమి క్రెసెండో నిర్వహించిన అంత్యాక్షరి పోటీల్లో ఎలక్ట్రానిక్స్ అండ్ ఇన్‌స్ట్రుమెంటేషన్ ఇంజనీరింగ్ ఈఐఈ విభాగానికి చెందిన జట్టు గెలుపొందింది.

ఆటోల్లో ప్రమాదకర ప్రయాణం

దుండిగల్, మార్చి 18 (ఆంధ్రజ్యోతి) : గండిమైసమ్మ చౌరస్తా నుంచి బౌరంపేట, పోచంపల్లి, సారెగూడెం, బౌరంపేట, బహదూర్‌పల్లి వెళ్లే ఆటోలన్నీ పాఠశాల విద్యార్థులతో కిక్కిరిసి పోతున్నాయి. డ్రైవర్లు కూడా నిర్లక్ష్యంగా వాహనాలను నడుపుతున్నారు. లాభాపేక్షతో ఎక్కువమంది విద్యార్థులను ఎక్కించుకోవాలనే ఉద్దేశంతో డ్రైవర్‌కు ఇరువైపులా ఇద్దరిద్దరిని కూర్చోబెట్టుకుని ప్రమాదకరంగా ప్రయాణం సాగిస్తున్నారు. అనుకోని పరిస్థితుల్లో ఏమైనా జరిగితే నష్టపోయేది విద్యార్థులు, వారి తల్లిదండ్రులే. ఈ విషయంలో ట్రాఫిక్ పోలీసులు దృష్టి సారించాలని స్థానికులు కోరుతున్నారు.


గండిమైసమ్మ చౌరస్తాలో ఓ ఆటోలో ఇలా

కన్జర్వేషన్ జోన్ ఎత్తివేయాలి

దుండిగల్, మార్చి 18 (ఆంధ్రజ్యోతి) : బౌరంపేటలో ని రైతుల భూములకు కన్జర్వేషన్ జోన్ ఎత్తివేయాలని రాష్ట్ర బీజేపీ జిల్లా అధ్యక్షులు డా.ఎస్.మల్లారెడ్డి సూచన మేరకు గ్రామ రైతులు బీజేపీ మండల అధ్యక్షులు పీసరి కృష్ణారెడ్డి ఆధ్వర్యంలో మంగళవారం గ్రామంలోని వార్డు కార్యాలయం వద్ద దరఖాస్తులు సమర్పించుకున్నారు. ఈ సందర్భంగా మల్లారెడ్డి మాట్లాడుతూ 2012లో అప్పటి ముఖ్యమంత్రి కిరణ్‌కుమార్‌రెడ్డి ఆధ్వర్యంలో ఈ జోన్లు ఏర్పాటు చేశారని తెలిపారు. కానీ జోన్ల నిర్ధారణ రైతులకు వ్యతిరేకంగా చేశారని, దానివల్ల ఈ రోజు రైతులు భూములను విక్రయించాలన్నా.. కొనుగోలు చేయాలన్నా.. ఎవరూ ముందురావడంలేదని ఆవేదన వ్యక్తం చేశారు. కాబట్టి రైతులకు అనుకూలంగా జోన్లను ఏర్పాటు చేసేవిధంగా ముఖ్యమంత్రిని కలిసి విన్నవించడానికి రైతులంతా సిద్ధంగా ఉండాలని సూచించారు. కేసీఆర్ పదేళ్ల పాలనలో ఈ సమస్యకు పరిష్కారం చూపలేదన్నారు. రైతుల పొలాల పక్కనే ఉన్న జోన్‌లో లేని బడా సంస్థలు పెద్ద పెద్ద అపార్ట్‌మెంట్లు నిర్మిస్తుంటే రైతుల భూములు మాత్రం కన్జర్వేషన్ జోన్‌కు బదలాయించడం వల్ల వారికి దిక్కుతోచని పరిస్థితి నెలకొందన్నారు.

కన్జర్వేషన్ జోన్ విషయంలో దరఖాస్తులు సమర్పించాలని రైతులకు తెలియజేస్తే ఒక్క రోజే 160 దరఖాస్తులు వచ్చాయని, ఇంకా చాలామంది అందుబాటులో లేక అందజేయలేకపోయారన్నారు.


దరఖాస్తులను స్వీకరిస్తున్న జిల్లా బీజేపీ అధ్యక్షులు మల్లారెడ్డి

ప్రస్తుత ప్రభుత్వం మేడ్చల్ జిల్లాలోని అన్ని గ్రామాల్లో రైతులకు రుణమాఫీ, రైతు భరోసా ఇవ్వకపోవడంతో రైతులకు తీవ్ర అన్యాయం జరిగిందన్నారు. దీని గురించి ఎవరైనా ప్రశ్నిస్తే మేడ్చల్ జిల్లా మొత్తం కమర్షియల్ ప్రైమ్ ల్యాండ్ అని, కాబట్టి ఇవ్వాల్సిన అవసరంలేదని అధికారులు చెబుతున్నారని పేర్కొన్నారు. ఇప్పటికైనా సీఎం ఈ విషయంలో జోక్యం చేసుకుని కన్జర్వేషన్ జోన్‌ను ఎత్తివేయాలని, లేకపోతే రైతులతో కలిసి ఉద్యమం కొనసాగిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కిసాన్ మోర్చా అధ్యక్షులు గోనె మల్లారెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి దుండిగల్ విఘ్నేశ్వర్, రాంచంద్రారెడ్డి, మల్లేష్ యాదవ్, సత్తిరెడ్డి, జంగారెడ్డి, ప్రభాకర్‌రెడ్డి, సీతారాంరెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, గ్రామ ప్రజలు, రైతులు పాల్గొన్నారు.

కూటి కోసం కోటి తిప్పలు

షాపూర్‌నగర్, మార్చి 18 (ఆంధ్రజ్యోతి): ఉన్న ఊరు, కన్నవారిని వదిలి ఉపాధి కోసం నగరానికి వలస వచ్చి దొరికింది తింటూ, ఏదో పనిచేసుకొంటూ ఎందరో జీవితాన్ని వెళ్లదీస్తున్నారు. అలాగే బిహార్‌కు చెందిన ఓ యువకుడు మండుటెండను లెక్కచేయకుండా ద్విచక్ర వాహనాన్ని షాపులా మార్చుకొని, షాపులో లభించే సామాన్ల కన్నా ఎక్కువ వస్తువులను ఈ బండిపై వేసుకొని గల్లీలు తిరుగుతూ ఉపాధిని వెతుక్కుంటున్నాడు. బైక్‌నే మూడు చక్రాల బండిగా మార్చుకుని, దానిపై జాలీతో ట్రాలీలా ఏర్పాటు చేసుకొని అన్నిరకాల ప్లాస్టిక్ సామగ్రిని నింపుకొని, అమ్మకాలు జరుపుతూ జీవనం సాగిస్తున్నాడు. అతడిని వివరణ కోరగా బీహార్ నుంచి వలస వచ్చి ప్లాస్టిక్ వ్యాపారం చేస్తున్నానని తెలిపాడు. ఓ వ్యాపారి వద్ద బండి, ప్లాస్టిక్ సామాన్లు తీసుకొని అమ్మకాలు జరుపగా వచ్చినవి యజమానికి ఇస్తానని, వచ్చిన దాంట్లో రోజువారీ కమీషన్‌లా తనకు వేతనం ఇస్తాడని తెలిపాడు. ఏదిఏమైనా ఎంత కష్టమో.. ఊహించుకొంటేనే బాధగా అనిపిస్తుంది కదా? నిత్యం బతుకు పోరులో ఇలాంటి వారు ఎందరో.


బైక్‌నే మూడు చక్రాల వాహనంగా మార్చుకొని ప్లాస్టిక్ సామగ్రి విక్రయం



మర్యాద పూర్వక కలయిక

జాతీయ ఎస్సీ కమిషన్ మెంబర్ రాంచందర్‌ను మంగళవారం జిల్లా కలెక్టరేట్‌లో జిల్లా అధ్యక్షులు మల్లారెడ్డి, ప్రధాన కార్యదర్శి దుండిగల్ విఘ్నేశ్వర్, తదితరులు మర్యాద పూర్వకంగా కలిశారు.

- దుండిగల్, మార్చి 18 (ఆంధ్రజ్యోతి)

ఆలయాల్లో ప్రారంభమైన బ్రహ్మోత్సవాలు

పేట్‌బషీరాబాద్, మార్చి 18 (ఆంధ్రజ్యోతి): రంగారెడ్డినగర్ డివిజన్‌లోని శ్రీశ్రీరేణుకా ఎల్లమ్మతల్లి సహిత శ్రీకామాక్షి సమేత శ్రీపసుపతినాథ, శ్రీవిజయగణపతి, శ్రీఅభయాంజనేయస్వామి వార్షికోత్సవ బ్రహ్మోత్సవాలు సోమవారం నుంచి ప్రారంభమయ్యాయి. ఏపీహెచ్‌పీ కాలనీలోని ఆలయంలో మంగళవారం చండీహోమం, సాయంత్రం 5 గంటలకు శ్రీకామాక్షి సమేత శ్రీపసుపతి నాథేశ్వరస్వామి పూజలు జరుగుతాయని, భక్తులు హాజరు కావాలని ఆలయకమిటీ సభ్యులు ఈ సందర్భంగా కోరారు.

క్రైమ్ సమాచారం

ఈవెంట్ గొడవ.. యువకుడిపై దాడి

- ఇరు వర్గాలపై కేసు నమోదు

పేట్‌బషీరాబాద్, మార్చి 18 (ఆంధ్రజ్యోతి) : డిసెంబర్ 31 వేడుకల నిర్వహణకు డబ్బులు తీసుకుని మోసగించిన యువకుడిని చితకబాదిన సంఘటన పేట్‌బషీరాబాద్ పోలీస్‌స్టేషన్ పరిధిలో ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. పోలీసుల కథనం ప్రకారం.. సుచిత్ర సమీపంలోని బౌద్ధనగర్‌కు చెందిన యశ్వంత్ ఈవెంట్ ఆర్గనైజర్‌గా పని చేస్తూ ఉపాధి పొందుతున్నాడు. ఇతడికి అల్వాల్ హైటెన్షన్ లైన్‌లో నివాసముండే శ్రీనాథ్‌రెడ్డి స్నేహితుడు. అయితే 2024 డిసెంబర్ 31 వేడుకలను నిర్వహించేందుకు ఫైనాన్షియర్ శ్రీనాథ్‌రెడ్డి వద్ద యశ్వంత్ రూ.5 లక్షలను తీసుకున్నాడు. వేడుకలను నిర్వహించకపోవడమే కాకుండా తీసుకున్న డబ్బులను ఇవ్వకుండా తిప్పుకుంటున్నాడు. యశ్వంత్‌ను ఈ నెల 14న శ్రీనాథ్‌రెడ్డి బయటకు పిలిపించి పాత దీవాన్ దాబా సమీపంలోని మద్యం దుకాణం వద్ద గొడవ పడ్డారు. అంతటితో ఆగకుండా యశ్వంత్‌ను కారులో ఎక్కించుకుని ఈసీఐఎల్‌కు తీసుకెళ్లి అక్కడ కూడా దాడి చేశారని యశ్వంత్ తల్లి కల్యాణి పోలీసులకు ఫిర్యాదు చేసింది. తమ కుమారుడిని కిడ్నాప్ చేసి తీసుకెళ్లిన శ్రీనాథ్‌రెడ్డి, సంజీవరెడ్డి, ప్రణయ్‌రెడ్డి, రాజశేఖర్‌రెడ్డిలతో తమ కుటుంబానికి ప్రాణహాని ఉందని ఫిర్యాదులో పేర్కొంది. శ్రీనాథ్‌రెడ్డి కూడా తమకు ఇవ్వాల్సిన డబ్బులను ఇవ్వకుండా మోసం చేస్తున్నాడని ఫిర్యాదు చేశాడు. దీంతో ఇద్దరి ఫిర్యాదులను స్వీకరించిన పోలీసులు కేసునమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

రోడ్డు ప్రమాదంలో కార్మికుడికి గాయాలు

పేట్‌బషీరాబాద్, మార్చి 18 (ఆంధ్రజ్యోతి) : రోడ్డు ప్రమాదంలో పారిశుధ్య కార్మికుడు గాయపడి ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నాడు. అల్వాల్‌లో నివాసముండే ఎం.కుమార్ కొంపల్లి పురపాలకసంఘం కార్యాలయంలో పని చేస్తున్నాడు. మంగళవారం ఉదయం దూలపల్లి గ్రామంలో పనులు ముగించుకుని కార్యాలయానికి నడుచుకుంటూ వెళ్తుండగా ఓ కారు వెనుక నుంచి ఢీకొట్టింది. దీంతో తీవ్రగాయాలకు గురైన కుమార్‌ను స్థానికంగా గల ఓ ప్రైవేట్ ఆస్పత్రికి తరలించి చికిత్స చేయిస్తున్నారు. తోటి కార్మికుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకున్న పేట్‌బషీరాబాద్ పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

యువకుడి అదృశ్యం

గాజులరామారం, మార్చి 18 (ఆంధ్రజ్యోతి) : ఇంట్లో ఎవరూ లేని సమయంలో బయటకు వెళ్లిన యువకుడు అదృశ్యమయ్యాడు. సూరారం పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. సూరారం లక్ష్మీనగర్‌కు చెందిన లఖన్ కౌసువ కుమారుడు రాహుల్ కౌసువ(19) ఈ నెల 17న తల్లిదండ్రులు పనికి వెళ్లి రాత్రి 8 గంటలకు ఇంటికి వచ్చేసరికి కన్పించలేదు. దీంతో చుట్టు పక్కల బంధువులు, స్నేహితుల వద్ద వెతికినా ప్రయోజనంలేదు. తండ్రి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.


రాహుల్

ఎక్కడ చూసినా చెత్తకుప్పలే!

- గచ్చిబౌలిలో పడకేసిన పారిశుధ్యం
- రోజూ చెత్తను తరలించడంలో సిబ్బంది నిర్లక్ష్యం
- దుర్వాసన, దోమల బెడదతో అనారోగ్యం పాలవుతున్న జనం
- పట్టించుకోని ఉన్నతాధికారులు

రాయదుర్గం, మార్చి 18 (ఆంధ్రజ్యోతి): గచ్చిబౌలి డివిజన్ అపరిశుభ్రతకు కేరాఫ్ అడ్రస్‌గా మారుతోంది. ఒకవైపు పారిశుధ్య కార్మికులు, అధికారుల నిర్లక్ష్యం... మరోవైపు ప్రజల బాధ్యతా రాహిత్యంతో డివిజన్ పరిధిలోని పలు ప్రాంతాల్లో చెత్తకుప్పలు పేరుకుపోతున్నాయి. అపరిశుభ్ర పరిసరాల కారణంగా అనారోగ్యం పాలవుతున్నామని జనం వాపోతున్నారు.



గచ్చిబౌలి డివిజన్‌లోని కాలనీల రహదారుల వెంబడి పేరుకుపోయిన చెత్తకుప్పలు



దుర్వాసన, దోమల బెడద

ముఖ్యంగా డివిజన్‌లోని గోపన్‌పల్లి, ఎన్టీఆర్ నగర్, గౌలిదొడ్డి, కేశవనగర్, నానక్‌రాంగూడ, రాయదుర్గం, మధురానగర్, గచ్చిబౌలి, రాయదుర్గం ముస్లిం బస్తీ ప్రాంతాల్లో పారిశుధ్య సమస్య తీవ్రంగా ఉంది. చెత్తకుప్పలు పేరుకుపోయి దుర్వాసన, దోమల బెడదతో స్థానికులు ఇబ్బందులు పడుతున్నారు. కొందరు అనారోగ్యం బారినపడి ఆస్పత్రుల చుట్టూ తిరుగుతున్నారు. రోజువారీగా జరగాల్సిన పారిశుధ్య పనులు జరగడం లేదని, ఈ విషయమై సంబంధిత అధికారులకు ఫిర్యాదు చేసినా పట్టించుకోవడం లేదని స్థానికులు ఆరోపిస్తున్నారు.

కంటి మీద కునుకు కరువు

చెత్త కుప్పల కారణంగా దోమలు పెరిగిపోతున్నాయని, రాత్రులు అవి విజృంభిస్తుండటంతో తమకు కంటిపై కనుకు పట్టడం లేదని ఆయా కాలనీల ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. పరిస్థితి ఇలానే ఉంటే.. రాబోయే రోజుల్లో తాము ఇళ్లలో ఉండలేని పరిస్థితి ఏర్పడుతుందని అంటున్నారు.

అవగాహన కల్పించినా మార్పులేదు..

కొన్ని ప్రాంతాల్లో ప్రజలు తమ ఇళ్లలోని చెత్తను స్వచ్ఛ ఆటో కార్మికులకు ఇవ్వకుండా రోడ్ల పక్కన పడేస్తున్నారని, దీనిపై వారికి అవగాహన కల్పించిన మార్పు రావడంలేదని పారిశుధ్య అధికారులు అంటున్నారు.

- ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి ప్రతి రోజూ పారిశుధ్య కార్యక్రమాలు నిర్వహించేలా చర్యలు తీసుకొని రోడ్ల వెంబడి చెత్తకుప్పలు నిల్వలేకుండా చూడాలని ఆయా కాలనీల ప్రజలు కోరుతున్నారు.

చెత్తతో దుర్వాసన

గచ్చిబౌలిలోని పలు కాలనీలు, బస్తీల్లో ఇటీవల కాలంలో రోజుల తరబడి చెత్త నిల్వ ఉంటోంది. దానిని నుంచి వచ్చే దుర్వాసనతో ఇళ్లలో ఉండలేకపోతున్నాం. ఒకవైపు దుర్వాసన, మరోవైపు దోమల కారణంగా వృద్ధులు, చిన్నారులు అనారోగ్యానికి గురవుతున్నారు. పారిశుధ్య సిబ్బంది ఎప్పటికప్పుడు చెత్తను తరలించేలా పారిశుధ్య విభాగం అధికారులు చర్యలు తీసుకోవాలని కోరుతున్నా.

-నర్సింహారెడ్డి, గచ్చిబౌలి

ప్రజలు సహకరించాలి

డివిజన్‌లో ఎక్కడా చెత్త నిల్వలు లేకుండా చర్యలు తీసుకుంటాం. కాలనీలు, బస్తీల్లో పర్యటించి పారిశుధ్య కార్మికులు సక్రమంగా పనులు నిర్వహించేలా చూస్తాం. చెత్తను స్వచ్ఛ ఆటోలకు ఇచ్చేలా ప్రజలకు అవగాహన కల్పించినప్పటికీ కొందరు వారికి ఇవ్వకుండా చెత్తను ఎక్కడపడితే అక్కడ వేయడంతో సమస్య ఏర్పడుతోంది. ఈ విషయంలో ప్రజలు కూడా సహకరించాలి.

-డాక్టర్ శ్రీకాంత్‌రెడ్డి, శేరిలింగంపల్లి సర్కిల్ ఏఎం అండ్ హెచ్ఓ



సీసీరోడ్డు పనులను పరిశీలిస్తున్న కార్పొరేటర్ దొడ్ల వెంకటేశ్‌గౌడ్

మౌలిక వసతుల కల్పనకు పెద్దపీట: కార్పొరేటర్

హైదర్‌నగర్, మార్చి 18 (ఆంధ్రజ్యోతి): ప్రతి కాలనీలో మౌలిక వసతుల కల్పనకు పెద్దపీట వేస్తున్నామని, ప్రజల సమస్యలు తెలుసుకుని ఎప్పటికప్పుడు పరిష్కరిస్తున్నామని కార్పొరేటర్ దొడ్ల వెంకటేశ్‌గౌడ్ అన్నారు. ఆల్విన్ కాలనీ డివిజన్‌లోని ఎల్లమ్మబండ రాజీవ్‌గాంధీ నగర్‌లో నిర్మిస్తున్న సీసీ రోడ్ల పనులను ఆయన మంగళవారం పరిశీలించారు. నాణ్యతా ప్రమాణాలతో వేగంగా పనులు పూర్తి చేయాలని కాంట్రాక్టర్‌కు సూచించారు. అనంతరం స్థానిక అంగన్‌వాడీ కేంద్రాన్ని కార్పొరేటర్ పరిశీలించారు. పిల్లలకు మెనూ ప్రకారం గుడ్డు, పౌష్టికాహారం అందించాలన్నారు. కేంద్రంలో ఏదైనా సమస్య ఉంటే తన దృష్టికి తీసువస్తే పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో కాలనీ అధ్యక్షుడు శ్రీనివాస్, స్థానికులు రవి, ధనుంజయ, మల్లేష్, బాలాజీనాయక్, బాలునాయక్, శ్రీనివాస్, రంజిత్, రమేష్, జానీ, ఖాజా, పద్మ, రేఖ, రైమ, ముంతాజ్, వర్క్‌ఇన్‌స్పెక్టర్ రవికుమార్ తదితరులు పాల్గొన్నారు.



కేశవరావుకు శుభాకాంక్షలు తెలుపుతున్న బీజేపీ నాయకులు

బీజేపీ రాష్ట్ర కౌన్సిల్ మెంబర్‌గా కేశవరావు

హైదర్‌నగర్, మార్చి 18 (ఆంధ్రజ్యోతి): బీజేపీ రాష్ట్ర కౌన్సిల్ మెంబర్‌గా ఆల్విన్‌కాలనీ డివిజన్‌కు చెందిన వీరమల్ల కేశవరావు నియమితులయ్యారు. ఈ సందర్భంగా మంగళవారం ఆల్విన్‌కాలనీ, హైదర్‌నగర్ డివిజన్లకు చెందిన బీజేపీ నాయకులు కేశవరావును ఆయన నివాసంలో కలిసి పుష్పగుచ్ఛాలు అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. బీజేపీ కౌన్సిల్ మెంబర్‌గా తన బాధ్యతలను సక్రమంగా నిర్వర్తించి పార్టీ బలోపేతానికి తనవంతు కృషి చేస్తానని కేశవరావు అన్నారు. కార్యక్రమంలో బీజేవైఎం రాష్ట్ర మాజీ ప్రధాన కార్యదర్శి అరుణ్‌కుమార్, మేడ్చల్ జిల్లా నాయకులు విజిత్, నియోజకవర్గ నాయకులు నర్సింగ్‌యాదవ్, చారీ, హాఫీజ్‌పేట డివిజన్ అధ్యక్షుడు జితేందర్ తదితరులు ఉన్నారు.



ఇఫ్తార్ విందులో పాల్గొన్న కార్పొరేటర్

మత సామరస్యానికి ప్రతీక 'ఇఫ్తార్'

గచ్చిబౌలి, మార్చి 18 (ఆంధ్రజ్యోతి): ఇఫ్తార్ విందులు మత సామరస్యానికి ప్రతీకగా నిలుస్తాయని శేరిలింగంపల్లి కార్పొరేటర్ రాగం నాగేందర్‌యాదవ్ అన్నారు. సోమవారం రాత్రి గచ్చిబౌలిలో నిర్వహించిన ఇఫ్తార్ విందులో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, పవిత్ర రంజాన్ మాసంలో ఉపవాసం ఉండే ముస్లిం సోదరుల కోసం ఇఫ్తారు విందులు ఏర్పాటు చేయడం అభినందనీయమన్నారు. రంజాన్‌మాస విశిష్టతను ఆయన కొనియాడారు. అన్ని మతాలు చెప్పేది ఒక్కటేనని, మనుషులంతా సోదర భావంతో ఉండాలన్నారు. ముందుగా ముస్లింలు ప్రార్థనలు నిర్వహించారు. కార్యక్రమంలో ముస్లిం మత పెద్దలు, స్థానికులు, నాయకులు పాల్గొన్నారు.



బస్తీ దవాఖానా సిబ్బందితో మాట్లాడుతున్న డీఎం అండ్ హెచ్ఓ సుధాకర్‌లాల్

బస్తీ దవాఖానాలను తనిఖీ చేసిన జిల్లా వైద్యాధికారి

గచ్చిబౌలి, మార్చి 18 (ఆంధ్రజ్యోతి): శేరిలింగంపల్లి నియోజకవర్గంలోని పలు బస్తీ దవాఖానాలను రంగారెడ్డిజిల్లా డీఎం అండ్ హెచ్ఓ డాక్టర్ సుధాకర్ లాల్ మంగళవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా డీఎం అండ్ హెచ్ఓ మాట్లాడుతూ, రంగారెడ్డిజిల్లాతో పాటు జంటనగరాల్లో ఉన్న 272 బస్తీ దవాఖానాల్లో ప్రజలకు అందుతున్న వైద్యసేవలపై ప్రభుత్వం ఆరా తీస్తున్నదని తెలిపారు. రాష్ట్ర వైద్య విధాన పరిషత్ కమిషనర్ ఆదేశాల మేరకు దవాఖానాలను తనిఖీ చేసి సిబ్బంది సమయ పాలన పాటిస్తున్నారా? రోగులకు ఏ విధమైన సేవలు అందిస్తున్నారనే అనే అంశాలను పరిశీలిస్తున్నామన్నారు. అనంతరం దవాఖానాల పని తీరుపై ప్రభుత్వానికి నివేదిక అందిస్తామన్నారు. ప్రేమ్‌నగర్, గంగారం, పాపిరెడ్డికాలనీల్లోని బస్తీ దవాఖానాలను తనిఖీ చేసిన డీఎం అండ్ హెచ్ఓ అక్కడ పనిచేస్తున్న సిబ్బందిని రోగులకు అందుతున్న సేవలను అడిగి తెలుసుకున్నారు. సిబ్బందికి ఆయన పలు సూచనలు చేశారు. కార్యక్రమంలో శేరిలింగంపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం సిబ్బంది పాల్గొన్నారు.

అభివృద్ధి పనులకు నిధులు మంజూరు చేయాలి

గచ్చిబౌలి, మార్చి18(ఆంధ్రజ్యోతి): నియోజకవర్గంలో అభివృద్ధి పనులు చేపట్టేందుకు నిధులు మంజూరు చేయాలని జోనల్ కమిషనర్ (జెడ్సీ) ఉపేందర్‌రెడ్డిని శేరిలింగంపల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి జగదీశ్వర్‌గౌడ్ కోరారు. ఈ మేరకు మంగళవారం జెడ్సీని కలిసి వినతి పత్రం అందజేశారు. తన వినతికి జెడ్సీ సానుకూలంగా స్పందించారని ఈ సందర్భంగా జగదీశ్వర్‌గౌడ్ తెలిపారు.



జెడ్సీకి వినతి పత్రం అందజేస్తున్న జగదీశ్వర్‌గౌడ్

ఇఫ్తార్‌కు వెళ్లొచ్చేసరికి ఇంట్లో చోరీ

బంజారాహిల్స్, మార్చి 18(ఆంధ్రజ్యోతి): ఇఫ్తార్‌కు వెళ్లి వచ్చే సరికి దుండగులు ఇల్లును గుల్ల చేశారు. విలువైన బంగారు ఆభరణాలు, స్వదేశీ, విదేశీ నగదు చోరీ చేశారు. షేక్‌పేట డైమండ్ హిల్ కాలనీకి చెందిన మహ్మద్ ముజాహిద్ కమల్ కుటుంబంతో కలిసి ఆస్ట్రేలియాలో ఉంటూ రెండు నెలల క్రితం తిరిగి వచ్చాడు. ఈ నెల 17న కుటుంబ సభ్యులతో కలిసి ఇఫ్తార్ కోసం బంధువుల ఇంటికి వెళ్లాడు. మంగళవారం తెల్లవారుజామున తిరిగి వచ్చే సరికి ఇంటి వెనుకవైపు తలుపు పగులగొట్టి ఉంది. లోపలికి వెళ్లి చూడగా వస్తువులు చిందరవందరగా పడిఉన్నాయి. అల్మారాలో ఉన్న 34 తులాల బంగారు ఆభరణాలు, రూ.4.5 లక్షల నగదు, 550 కెనడియన్ డాలర్లు కనిపించలేదు. బాధితుడి ఫిర్యాదు మేరకు ఫిలింనగర్ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. సీసీ కెమెరా ఫుటేజీని పరిశీలించి పోలీసులు ఆధారాలను సేకరించారు.



ఆధారాలను సేకరిస్తున్న క్లూస్ టీం

'కాయదమ్మకుంట'ను ఆహ్లాదకరంగా తీర్చిదిద్దుతాం

- ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ

మియాపూర్,మార్చి18(ఆంధ్రజ్యోతి): కాయదమ్మకుంట చెరువును అందంగా, ఆహ్లాదకరంగా తీర్చిదిద్దుతామని పీఏసీ చైర్మన్, ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ అన్నారు. మంగళవారం హఫీజ్‌పేట కాయదమ్మకుంట చెరువు సుందరీకరణ పనులను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ప్రభుత్వం, పరిశ్రమల భాగస్వామ్యంతో చెరువు సుందరీకరణ పనులు జరుగుతున్నాయన్నారు. ఈ పనులతో ఎన్నో ఏళ్లుగా మురికి కూపంగా ఉన్న ఈ చెరువు దశ,దిశ మారునుందని ఎమ్మెల్యే అన్నారు. స్వచ్ఛమైన నీటితో చెరువు కళకళ ఆడనుందని అన్నారు. చెరువు కట్టను పటిష్ఠం చేయడంతో పాటు వాకింగ్ ట్రాక్, గ్రీనరీ ఏర్పాటు చేస్తారన్నారు. నాణ్యతలో రాజీ పడకుండా పనులు చేపట్టాలని అధికారులను ఎమ్మెల్యే ఆదేశించారు. చెరువు పరిసర కాలనీవాసులు కూడా చెరువు పరిరక్షణతో పాటు పరిశుభ్రంగా ఉండేందుకు సహకరించాలని కోరారు. కార్యక్రమంలో స్థానికులు, నాయకులు పాల్గొన్నారు.



కాయదమ్మకుంట చెరువు సుందరీకరణ పనులను పరిశీలిస్తున్న ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ

సీఎంసీ ఎన్‌క్లేవ్‌లోని సమస్యలు పరిష్కరిస్తా: ఎమ్మెల్యే

గచ్చిబౌలి, మార్చి18(ఆంధ్రజ్యోతి): శేరిలింగంపల్లి డివిజన్ మసీద్‌బండలోని సీఎంసీ ఎన్‌క్లేవ్ రెసిడెంట్స్ వెల్ఫేర్ అసోసియేషన్ కాలనీలో మంగళవారం ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ పర్యటించారు. ఈ సందర్భంగా స్థానికులు తమ కాలనీలో సీసీరోడ్లు వేయాలని, తాగునీటి వ్యవస్థను మెరుగుపర్చాలని, వీధి దీపాలు, డ్రైనేజీ వంటి సమస్యలను పరిష్కరించాలని కోరారు. గాంధీ మాట్లాడుతూ, సీఎంసీ ఎన్‌క్లేవ్‌లో అసంపూర్తిగా ఉన్న రోడ్ల నిర్మాణాన్ని పూర్తి చేస్తామని, డ్రైనేజీ, తాగునీటి సరఫరా వ్యవస్థను మెరుగుపర్చడంతో పాటు అన్ని సమస్యలను పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. తాగునీటి సరఫరాలో అంతరాయం లేకుండా చూడాలని, లోప్రెషర్ సమస్యను పరిష్కరించాలని జలమండలి అధికారులను ఆదేశించారు. కార్యక్రమంలో నాయకులు మారబోయిన రాజుయాదవ్, మల్లేశ్‌యాదవ్, మహేష్, సీఎంసీ ఎన్‌క్లేవ్ కాలనీ వాసులు సాంబశివరావు, రామ్మోహన్‌రావు, మురళీకృష్ణ, మూర్తి, శ్రీనివాస్ పాల్గొన్నారు



వివిధ పార్టీల నాయకులతో మాట్లాడుతున్న డీసీ ముకుందారెడ్డి

ఎన్నికల ఖర్చుల వివరాలు అందజేయాలి: డీసీ

గచ్చిబౌలి,మార్చి18(ఆంధ్రజ్యోతి): గత అసెంబ్లీ ఎన్నికల్లో పోటీ చేసిన అభ్యర్థులు ఎన్నికల ఖర్చుల వివరాలను ఇప్పటి వరకు అందజేయలేదని, మరో వారం లోపు ఆ వివరాలను తమకు సమర్పించకపోతే రాబోయే ఎన్నికల్లో పోటీ చేసేందుకు అనర్హులవుతారని శేరిలింగంపల్లి కమిషనర్ ముకుందారెడ్డి అన్నారు. ఓటర్ లిస్ట్‌లో తప్పులపై వివిధ పార్టీల నాయకులతో ఆయన సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ, చనిపోయిన ఓటర్ల ధ్రువీకరణ పత్రాలు ఆయా పార్టీలు లేదా.. సంబంధికులు గానీ సమర్పిస్తే తప్ప మరణించిన వారి ఓట్లను జాబితానుంచి తొలగించలేమన్నారు. ఎన్నికల నియమ నిబంధనలను అభ్యర్థులు తప్పక పాటించాలన్నారు. ఓటరు నమోదులో ప్రజల భాగస్వామ్యం ఉండాలని, ప్రతి వారం నిర్వహించే సమీక్ష సమావేశాలకు అన్ని పార్టీల నాయకులు హాజరవుతున్నప్పటికీ చనిపోయిన ఓటర్ల వివరాలను మాత్రం సమర్పించడం లేదన్నారు. రాబోయే సమావేశంలోగా ఏవైనా సవరణలు ఉంటే తమ దృష్టికి తీసుకురావాలని నాయకులను కోరారు. 18 ఏళ్లు నిండిన వారు ఓటరుగా నమోదు చేసుకోవాలని ముకుందారెడ్డి పిలుపు నిచ్చారు. టీడీపీ నాయకుడు వెంకటేశ్ గౌడ్ మాట్లాడుతూ, చిన్న గది అడ్రస్‌పై 28 ఓట్లు ఉన్నాయని, గతంలో ఫిర్యాదు చేసినా ఎలాంటి చర్యలు తీసుకోలేదని, వెంటనే వారిని జాబితా నుంచి తొలగించాలని డీసీని కోరారు. స్పందించిన డీసీ తాను పరిశీలించి తొలగిస్తామని హామీ ఇచ్చారు. బీజేపీ నాయకులు శ్రీహరి రెండు బూత్‌లో చనిపోయిన ఓటర్ల ధ్రువీకరణ పత్రాలను డీసీకి సమర్పించారు. కార్యక్రమంలో బీజేపీ, కాంగ్రెస్, బీఆర్ఎస్, టీడీపీ, జనసేన పార్టీల నాయకులు పాల్గొన్నారు.



రోడ్డు విస్తరణ పనుల్లో భాగంగా ప్రొక్లెయినర్‌తో ఇళ్లను తొలగిస్తున్న జీహెచ్ఎంసీ అధికారులు

రోడ్డు విస్తరణకు అడ్డుగా ఉన్న ఇళ్ల తొలగింపు

చందానగర్, మార్చి18 (ఆంధ్రజ్యోతి): చందానగర్ నుంచి అమీన్‌పూర్ వరకు వెళ్లే శ్రీదేవి థియేటర్ రోడ్డు విస్తరణలో భాగంగా అడ్డుగా ఉన్న ఇళ్లను మంగళవారం జీహెచ్ఎంసీ అధికారులు తొలగించారు. ఈ సందర్భంగా ఉపకమిషనర్ మోహన్‌రెడ్డి మాట్లాడుతూ. రోడ్డు విస్తరణకు అడ్డుగా ఉన్న భవనాలను ఖాళీ చేయాలని వాటి యజమానులకు గతంలో అనేకసార్లు నోటీసులు ఇచ్చామని, వారు స్పందించకపోవడంతో తామే తొలగించామని తెలిపారు. చందానగర్ రైల్ చౌరస్తా నుంచి అమీన్‌పూర్ కమాన్ వరకు 150 అడుగుల రోడ్డు నిర్మాణం సాగుతున్న నేపథ్యంలో జోనల్ కమిషనర్ ఆదేశాలతో ఇళ్ల తొలగింపులు చేపట్టారు. టౌన్‌ప్లానింగ్ అధికారులు, సిబ్బంది ఉన్నారు



కార్పొరేటర్ శ్రీకాంత్‌ను కలిసిన శ్రీలక్ష్మీవెంకటనగర్, జనప్రియవెస్ట్‌సిటీ కాలనీల వాసులు

ప్రాధాన్యతా క్రమంలో సమస్యలు పరిష్కరిస్తాం

- మియాపూర్ కార్పొరేటర్ శ్రీకాంత్

మియాపూర్, మార్చి 18 (ఆంధ్రజ్యోతి): కాలనీల్లోని సమస్యలను ప్రాధాన్యతా క్రమంలో పరిష్కరిస్తామని మియాపూర్ కార్పొరేటర్ శ్రీకాంత్ అన్నారు. మియాపూర్ శ్రీలక్ష్మీవెంకటనగర్, జనప్రియవెస్ట్‌సిటీ రెసిడెంట్స్ వెల్ఫేర్ అసోసియేషన్ వాసుల కార్పొరేటర్‌ను మంగళవారం కలిసి తమ కాలనీల్లోని సమస్యలను పరిష్కరించాలని కోరుతూ వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడు, కాలనీల వాసులు తన దృష్టికి తీసుకొచ్చిన సమస్యలను ప్రాధాన్యతా క్రమంలో పరిష్కరిస్తామన్నారు. రోడ్లు, డ్రైనేజీ, మంచినీటి సమస్యలు సత్వరమే పరిష్కరమయ్యేలా కృషి చేస్తానని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో కాలనీ వాసులు శ్రీనివాసరావు, మోహన్, మోహన్‌రెడ్డి, ప్రవీణ్‌గౌడ్, శివ కోటేశ్వరరావు, జనప్రివెస్ట్‌సిటీ అసోసియేషన్ సభ్యులు లక్ష్మణ్‌ప్రసాద్, సత్యనారాయణరెడ్డి, మోహన్‌రెడ్డి, రామలింగంగౌడ్, మల్లికార్జున్, ఇమ్మానియేల్, సోమిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

హెల్త్ ఇన్సూరెన్స్ పేరుతో మోసం

కేపీహెచ్‌బీకాలనీ, మార్చి 18 (ఆంధ్రజ్యోతి): హెల్త్ ఇన్సూరెన్స్ పేరుతో అమోర్ ఆస్పత్రి యాజమాన్యం మోసం చేస్తున్నదని వెంకట్ రెడ్డి అనే వ్యక్తి కూకట్‌పల్లి పోలీసులకు మంగళవారం ఫిర్యాదు చేశాడు. 2022లో నల్లగొండ జిల్లా హాలియా ప్రాంతానికి చెందిన విజేత(28) స్టార్ హెల్త్ ఇన్సూరెన్స్‌తో అమోర్ ఆస్పత్రిలో చికిత్స చేయించుకుంది. తాజాగా ఓ ప్రైవేటు ఏజెన్సీ నుంచి ఫోన్ చేసి రూ. 1,14,539 కట్టాలని బెదిరించారు. విషయం ఏంటని తెలుసుకునేందుకు ఆస్పత్రికి వస్తే సరైన సమాధానం చెప్పలేదని బాధితురాలి సోదరుడు వెంకట్‌రెడ్డి తెలిపారు. ఇన్సూరెన్స్ కవర్ అయిందనుకున్నామని, ఆస్పత్రితో ఒప్పందం చేసుకున్న థర్డ్ పార్టీ లోన్ తీసుకుని మోసం చేస్తుందన్నారు. మాకు నిజం చెప్పకుండా ఆస్పత్రి ఎందుకు రహస్యంగా ఉంచిందో అర్థం కాలేదన్నారు.

ఇన్సూరెన్స్ నుంచి క్లెయిమ్ అయిందా లేక థర్డ్ పార్టీ నుంచి ఆస్పత్రి క్లెయిమ్ చేసుకుందా అనేది స్పష్టత ఇవ్వలేదన్నారు.ఇన్సూరెన్స్ క్లెయిమ్ కాకపోతే ఆ విషయం రోగి కుటుంబ సభ్యులకు సమాచారం ఇవ్వకుండా ఏజెన్సీ నుంచి లోన్ ఇప్పించి అప్పులపాలు చేయడం ఏంటని ప్రశ్నించారు. బాధితుల ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

శ్రీరామనగర్‌లోని సమస్యలను పరిష్కరిస్తాం

- కార్పొరేటర్ రాగం నాగేందర్‌యాదవ్

గచ్చిబౌలి, మార్చి 18 (ఆంధ్రజ్యోతి): శేరిలింగంపల్లి డివిజన్ శ్రీరామనగర్ బీసీ బ్లాక్‌లో నెలకొన్న సమస్యలను దశల వారీగా పరిష్కరిస్తామని కార్పొరేటర్ రాగం నాగేందర్‌యాదవ్ అన్నారు. జీహెచ్ఎంసీ ఇంజనీర్లు, ఏఎంహెచ్ఓ డాక్టర్ శ్రీకాంత్‌రెడ్డితో కలిసి ఆయన మంగళవారం శ్రీరాంనగర్‌లో పర్యటించి కాలనీలోని సమస్యలను పరిశీలించారు. కాలనీలోని అంతర్గత రహదారులపై డ్రైనేజీ నీరు వదులుతున్నారని, దీంతో కాలనీలో దుర్గంధభరితంగా మారుతున్నాయని పలువురు ప్రజావాణిలో ఫిర్యాదు చేసిన నేపథ్యంలో డ్రైనేజీ వ్యవస్థను మెరుగుపర్చేందుకు ప్రయత్నిస్తానని స్థానికులకు ఆయన హామీ ఇచ్చారు. కాలనీలో మిగతా సీసీరోడ్ల నిర్మాణం పూర్తి చేయడంతో పాటు తాగునీటి వ్యవస్థను మెరుగు పరుస్తామన్నారు. ఏఎంహెచ్ఓ శ్రీకాంత్‌రెడ్డితో కలిసి కార్పొరేటర్ రెండు బ్లాక్‌ల్లో ఉన్న హాస్టళ్లను తనిఖీ చేశారు. హాస్టళ్లలో పారిశుధ్య నిర్వహణను మెరుగుపరుచుకోవాలని నిర్వాహకులకు సూచించారు. హాస్టళ్లపై తరుచూ ఫిర్యాదులు వస్తున్నాయని, నిబంధనలు పాటించకపోతే సీజ్ చేస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో కాలనీ అధ్యక్షుడు శివకుమార్, జగన్మోహన్‌రెడ్డి, ఉపాధ్యక్షుడు వెంకటేశ్వరరావు, కార్యదర్శి క్రాంతికుమార్ తదితరులు పాల్గొన్నారు.



హాస్టళ్లను తనిఖీ చేస్తున్న కార్పొరేటర్ నాగేందర్‌యాదవ్

టీ తాగి వచ్చేలోపు స్కూటీ మాయం

అల్లాపూర్, మార్చి 18 (ఆంధ్రజ్యోతి):టీ తాగి వచ్చేలోపు స్కూటీ మాయమైన ఘటన పర్వత్‌నగర్‌లో ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. వసంతనగర్‌కు చెందిన నాగారం కిష్టయ్య(35) గత గురువారం పర్వత్‌నగర్‌లో స్కూటీ పార్క్ చేసి టీ తాగటానికి వెళ్లాడు. 20 నిమిషాల తర్వాత వచ్చి చూడగా స్కూటీ కనిపించలేదు. బాధితుడు సోమవారం రాత్రి పోలీసులకు ఫిర్యాదు చేశాడు.

రోడ్డు ప్రమాదంలో యువకుడి దుర్మరణం

రాయదుర్గం, మార్చి18 (ఆంధ్రజ్యోతి): రోడ్డు ప్రమాదంలో యువకుడు దుర్మరణం చెందిన ఘటన గచ్చిబౌలి పోలీస్‌స్టేషన్ పరిధిలో జరిగింది. ఎస్ఐ రాజశేఖర్‌రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం.. కాకినాడ జిల్లా ప్రత్తిపాడు మండలం వేములపల్లి గ్రామానికి చెందిన పిల్లి రమణ కుటుంబం కొంతకాలం క్రితం నగరానికి వలసవచ్చి మియాపూర్ గోపాల్‌రావునగర్‌లో నివాసం ఉంటోంది. రమణ స్థానికంగా అపార్ట్‌మెంట్‌లో వాచ్‌మెన్‌గా పని చేస్తుండగా, అతని కుమారుడు సతీష్(22) జోమాటోలో ఫుడ్‌డెవలరీ బాయ్‌గా పనిచేస్తున్నాడు. మంగళవారం మధ్యాహ్నం సతీష్ తన బావమ్మర్ది లోకేష్‌తో కలిసి స్కూటీపై కొండాపూర్‌కు వచ్చాడు. మధ్యాహ్నం 2.30 గంటలకు తిరిగి ఇంటికి వెళ్తుండగా, కొండాపూర్ కిమ్స్ ఆస్పత్రి వద్ద సతీష్ సడన్‌బ్రేక్ వేయడంతో స్కూటీ అదుపు తప్పి మియాపూర్ డిపోకు చెందిన ఆర్టీసీ బస్సు వెనుక చక్రాల కింద పడ్డాడు. తీవ్ర గాయాలు కావడంతో సతీష్ ఘటనా స్థలంలోనే మృతి చెందగా, బావమ్మర్ది లోకేష్‌కు స్వల్ప గాయాలయ్యాయి. ఘటనా స్థలాన్ని పరిశీలించిన పోలీసులు మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ఆస్పత్రికి తరలించి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.



సతీష్ (ఫైల్)